# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com
గురువారం, హైదరాబాద్ 03.07.2025 | 24 క్యారెట్లు 1,00.750 | కిలో వెండి 1,20,000 | 26 °C | సంపుటి:3 | సంచిక:185
www.vishalabharati.com




## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం..



## రేవంత్‌రెడ్డి తెలంగాణకు
# పట్టిన అబద్దాల వైరస్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు
- బనకచర్లపై చర్యకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్
- రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి
- హెూదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం
- ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజం
- చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్ట్‌లను అడ్డుకున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హెూదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు

మిగతా 2లో



# చంద్రబాబుతో .. తగ్గేదేలే

- నీటిపారుదల శాఖ మంత్రితో సీఎం సమావేశం
- గోదావరి కృష్ణా బేసిన్ జలవివాదాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానం
- రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అనేక అంశాలపై చర్చ
- ఆంధ్రప్రదేశ్ చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం
- రాష్ట్ర శాశ్వత హక్కుల కోసం ముందుకు వెళ్తాము

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల విషయంలో కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కొనసాగుతున్న రగడ తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణా

మిగతా 2లో



## బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక వెనుక కేసీఆర్ హస్తం

- తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడు
- కేసీఆర్ సూచనతోనే రాంచందర్‌రావు ఎంపిక
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన కామెంట్స్
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య డీల్ జరిగిందని అన్నారు
- దీనిపై కేంద్ర హెూంమంత్రి బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత ఎన్. రాంచదర్‌రావు బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. కొత్త అధ్యక్షుడి నియాకంపై చాలా కాలంగా చర్చ జరగుతోంది. రేసులో ఈటల రాజేందర్, లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్ తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపించగా.. అనుహ్యంగా రేసులో లేని రాంచందర్ రావు తెరపైకి

మిగతా 2లో

## జనవరి 28 నుంచి మేడారం జాతర

- మేడారం మహాజాతర తేదీలను ప్రకటించిన పూజారులు
- వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి
- జనవరి 28న గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు
- 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి ఆగమనం
- 31న వనప్రవేశంతో జాతరకు ముగింపు

2





# చేనేతలకు లక్ష రుణమాఫీ

### చేనేత కార్మికులకు కూడా రేవంత్ ప్రభుత్వం గుడ్ న్యూస్

- రూ.లక్ష వరకు చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు
- రూ.33 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ
- 2025-26 బడ్జెట్ నిధుల నుంచి రుణమాఫీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సర్కారు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా చేనేత కార్మికులకు కూడా రేవంత్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రూ.లక్ష వరకు చేనేత కార్మికులకు రుణమాఫీ అమలుకు సిద్ధమైంది. దీనికోసం అవసరమైన రూ.33 కోట్లు మంజూరు చేస్తూ పరిశ్రమలు, వాణిజ్య శాఖ తరఫున ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.33 కోట్లను చేనేత కార్మికులకు రుణమాఫీగా చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2025-26 బడ్జెట్ నిధుల నుంచి రుణమాఫీకి సంబంధించి మొత్తాన్ని విడుదల చేయనున్నారు. చేనేత రుణమాఫీ పథకం కింద 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు చేనేత కార్మికులు వివిధ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో వ్యక్తిగతంగా తీసుకున్న రుణాలకు రుణమాఫీ వర్తిస్తుంది. చేనేత వస్త్రాల ఉత్పత్తి, నిర్వహణ మూలధనం, ఇతర చేనేత వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకున్న రుణాలు దీని పరిధిలోకి వస్తాయి. రుణమాఫీ అమలు కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీని.. చేనేత డైరెక్టర్ అధ్యక్షతన

మిగతా 2లో

# ఈ రేసు.. అరవింద్ కుమార్‌కు నోటీసులు

- ఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు
- గురువారం ఉదయం విచారణకు హాజరు కావాలి
- పార్ములా ఈ రేసు కేసులో అరవింద్ కుమారే నిధులు బదిలీ
- ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు బదిలీ
- కేటీఆర్ నోటి మాట ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు డబ్బులు బదిలీ
- 2024లో రెండో ఎడిషన్‌కు సంబంధించి ఆర్థిక అక్రమాల ఆరోపణలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్ములా ఈ రేసు కేసులో.. విదేశీ సంస్థకు అరవింద్ కుమారే నిధులు బదిలీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు బదిలీ చేయడంతో ఆయన విచారణ ఎదుర్కొంటున్నారు. కేటీఆర్ నోటి మాట ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు తాను డబ్బులు బదిలీ చేశానని చెబుతున్నారు. 2023లో హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ రేసు, 2024లో రెండో ఎడిషన్‌కు సంబంధించి ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఉన్నాయి. ఈ రేసు నిర్వహణలో రూ.55 కోట్ల నిధులు లండన్‌కు చెందిన ఒక కంపెనీకి మళ్లించారని.. దీనికి సంబంధిత అధికారుల ఆమోదం లేకుండా జరిగిందని కేసులు నమోదయ్యాయి. ఈ అక్రమాల వల్ల హెచ్ఎండీఏకు అదనంగా మరో రూ.8.06 కోట్ల అదనపు పన్ను భారం పడిందని ప్రభుత్వం గుర్తించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దానా కిషోర్ ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ డిసెంబర్ 18, 2024న ఎఫ్ఐఆర్ నమోదు

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
3.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily

## పారదర్శకంగా గ్రూప్-1 నిర్వహణ



**హైదరాబాద్:** గ్రూప్-1 పరీక్షలను పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) హైకోర్టులో వాదనలు వినిపించింది. మూల్యాంకనం, హాల్ టికెట్ల జారీపై పిటిషనర్ల వాదనను తప్పుబట్టింది. వందల పోస్టులకు లక్షల సంఖ్యలో అభ్యర్థులు పరీక్ష రాసినప్పుడు ఇలాంటి ఆరోపణలు సహజమేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ అయ్యర్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేసింది. 2024, అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు, అసమానతలు చోటుచేసుకున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట శివనగర్‌కు చెందిన కె.పర్శరాములుతో పాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

GENERAL NEWS

# ఈ రేసు.. అరవింద్ కుమార్‌కు నోటీసులు

మొదటి పేజి తరువాయి



చేసింది. ఈ ఎఫ్‌ఐఆర్‌లో కేటీఆర్‌ను ప్రధాన ఆరోపితుడిగా (A1), అరవింద్ కుమార్‌ను A2గా, బీఎల్ఎన్ రెడ్డిని A3గా పేర్కొన్నారు. అరవింద్ కుమార్ 2023లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా ఉన్నారు. ఆయన కేటీఆర్ ఆదేశాల మేరకు నిధులను బదిలీ చేశానని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. జూన్ 25, 2025న అరవింద్ కుమార్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది, జూలై 1, 2025న విచారణకు హాజరు కావాలని కోరింది. అయితే, అరవింద్ కుమార్ జూన్ 30 వరకు సెలవులో ఉన్నారు. కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం యూరప్ వెళ్లారు. ఆయన తిరిగి రావడంతో నోటీసులు జారీ చేశారు. ఇంతకు ముందు జనవరి 8, 2025న అరవింద్ కుమార్ హైదరాబాద్‌లోని ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ సుమారు 5 గంటల పాటు జరిగింది, నిధుల బదిలీకి సంబంధించి విస్తృతంగా ప్రశ్నించారు. గ్రీన్‌కో స్పాన్సర్‌షిప్ నుండి ఎందుకు వైదొలిగారనే అంశంపై కూడా ప్రశ్నలు అడిగారు. జనవరి 7, 2025న అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. - ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ఈ కేసులో జోక్యం చేసుకుంది. విచారణ జరుపుతోంది. అరవింద్ కుమార్ తన వాదనలో, తాను కేటీఆర్ ఆదేశాల మేరకు నిధులను బదిలీ చేశానని, అందులో తన వ్యక్తిగత ప్రమేయం లేదని పేర్కొంటున్నారు. - అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఆధారంగా తదుపరి విచారణలు జరగనున్నాయి. అరవింద్ కుమార్ విచారణ తర్వాత కేటీఆర్ ను మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉంది.

# చంద్రబాబుతో ఢీ.. తగ్గేదేలే

మొదటి పేజి తరువాయి



ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయింపులు జరిగాకే మిగులు, వరద జలాల మాట తెలంగాణలో నిర్మాణమవుతున్న నీటి ప్రాజెక్టులకు పక్కాగా నీళ్ల కేటాయింపులు జరిపిన తర్వాత మిగులు, వరద జలాలకు పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మిగులు, వరద జలాలలోను రెండు రాష్ట్రాల మధ్య నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి కృష్ణా బేసిన్ జలవివాదాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇక గోదావరి కృష్ణ బేసిన్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా అన్న అంశం పైన పూలే ప్రజా భవన్ లో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అనేక అంశాలను, జల వివాదాలపైన జరిగిన చారిత్రక పరిణామాలను తెలుసుకున్నారు.

కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులను కృష్ణ, గోదావరి జిల్లాలలో తెలంగాణ హక్కులను ఉల్లంఘించి ఆంధ్రప్రదేశ్ చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను సమగ్రంగా ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక దీనిపైన మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు మధ్య కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి అన్నారు. ఆ పని చేస్తేనే ఏపీ, తెలంగాణా నీటి పంచాయితీకి చెక్ తెలంగాణ కడుతున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపినప్పుడే జల వివాదాలకు పరిష్కారం దొరుకుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కృష్ణ గోదావరి జలాల్లో తెలంగాణ రాష్ట్ర శాశ్వత హక్కుల కోసం ముందుకు వెళ్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఏపీ ఆ ప్రాజెక్ట్ లపై ఎందుకు అభ్యంతరం చెప్తోంది ఇరు రాష్ట్రాల మధ్య ఉన్నత స్థాయి అధికారుల మధ్య చర్చ జరగాలని ఈ విషయాల పైన తేలకపోతే అపెక్స్ కమిటీ ఉంది, చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల వివాదాల పైన కేంద్రం పైన ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల నీటి కేటాయింపులతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.

ఒకవైపు అభ్యంతరాలు, మరోవైపు ఏపీ నిర్మాణాలు ఒకవైపు తెలంగాణ నికర జలాలపై అభ్యంతర పెడుతూ మరో వైపు మిగులు జలాల పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు ఎలా నిర్మిస్తున్నదో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణ గోదావరి జలాలలో తెలంగాణ హక్కుల కోసం సాంకేతిక అంశాలను ప్రభుత్వాల ముందు, రాజకీయ అంశాలను ప్రజల ముందు, న్యాయపరమైన అంశాలను న్యాయస్థానాలలో పోరాటం చేస్తామన్నారు. ఏపీపై జల వివాదాల నేపథ్యంలో సమరానికి సిద్ధమైన రేవంత్ ఈ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మొత్తంగా కృష్ణ గోదావరి జలాల విషయంలో ఏపీ పై సమరానికి సన్నద్ధమైనట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యలతో అర్థమవుతుంది.

# బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక వెనుక కేసీఆర్ హస్తం



వచ్చారు. పార్టీ అధిష్టానం ఆయన పేరును ఖరారు చేయటంతో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన ఎంపిక వెనుక ఏపీ సీఎం చంద్రబాబు హస్తం ఉన్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే అలాంటిదేమీ లేదని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు. తాజాగా రాంచందర్‌రావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హస్తం ఉందని కాంగ్రెస్ బహిష్కృత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన కామెంట్స్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని.. అందులో భాగంగానే అసలు రేసులోనేలేని రాంచందర్ రావును కొత్త కమల దళపతిగా ఎంపిక చేసినట్లు చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీకి కావాల్సింది ఎంపీ సీట్లే కాబట్టి.. మద్దతు ఇచ్చేందుకు బీఆర్ఎస్ రెడీగా ఉండి ఓ డమ్మీని అధ్యక్షుడిగా చేసిందని చెప్పుకొచ్చారు. 'కిషన్ రెడ్డి- మైంహోం రామేశ్వరరావు- కేసీఆర్ ఇది ఓ లైన్‌అప్. ఈ లైన్‌అప్‌లోనే రాంచందర్ రావు గారిని వీరు ప్రపోజ్ చేసి ఉంటరు. కేసీఆర్ మీడియా కూడా రాంచందర్‌రావును హైలెట్ చేసింది. కేసీఆర్ ఆలోచన ప్రకారమే రాంచందర్ రావు నియామకం జరిగి ఉంటుంది. బీజేపీ అధికారంలోకి వచ్చే ఉద్దేశ్యం ఉంటే 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చకుండా ఉండాల్సింది. అప్పటి వరకు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉన్న సినారియో.. బండి సంజయ్ మార్పుతో అనుహ్యాంగా కాంగ్రెస్ రేసులోకి వచ్చింది. ఇప్పుడు బీజేపీ టార్గెట్ ఎంపీ సీట్లు. అందుకు బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీకి హామీ వచ్చి ఉండొచ్చు. ఈ రాష్ట్రం వరకు వదిలేయాలని బీఆర్ఎస్ బీజేపీని కోరి ఉంటది. బీజేపీని పెద్దగా పెరగనీయకుండా అట్ల ఉంచుర్రి అని అనుకోవచ్చు. అందులో భాగంగానే రాంచందర్ రావు ఎంపిక జరిగి ఉంటుంది.' అని తీన్మార్ మల్లన్న హాట్ కామెంట్స్ చేశారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం..

## సిగాచి యాజమాన్యం ప్రకటన

**హైదరాబాద్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు. ప్రమాదంలో 40 మంది మృతి చెందారని, మరో 33 మందికి గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది. కాగా.. నిన్న (మంగళవారం) పాశమైలారంలో ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిగాచి కంపెనీపై కఠిన చర్యలు తీసుకుంటామని, మానవీయకోణంలో చనిపోయిన వారి కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కోటి రూపాయలను కంపెనీ ద్వారా బాధితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే 48 గంటలు గడిచినప్పటికీ కంపెనీ ఎండీ ఘటనా స్థలికి రాకపోవడంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో ఈరోజు సిగాచి కంపెనీ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. చనిపోయిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు క్షతగాత్రులకు వైద్య ఖర్చులను తామే భరిస్తామని సిగాచి యాజమాన్యం పేర్కొంది.

# జనవరి 28 నుంచి మేడారం జాతర

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. తొలిరోజు జనవరి 28న సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి సారలమ్మను, గోవింద రాజు, పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర మొదలవుతుంది. రెండో రోజు 29న సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగ.

# చేనేతలకు లక్ష రుణమాఫీ

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయి కమిటీ నుంచి వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదించిన తర్వాత రుణమాఫీ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. మరోవైపు చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేసేందుకు అవసరం అయిన రూ.33 కోట్లకు చెందిన పరిపాల అనుమతులు జారీ అయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో మల్లికార్జున ఖర్గే గ్రామ శాఖల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగిస్తూ.. చేనేత కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పారు. చేనేత కార్మికుల వివరాలను సేకరించి వెరిఫికేషన్ ప్రక్రియ చేస్తున్నామని.. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే చేనేత కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. అలాగే రూ. లక్ష రుణమాఫీ పూర్తయిన తర్వాత.. అవసరం ఉన్న కార్మికులు మళ్లీ వెంటనే రుణం తీసుకోవచ్చని వెల్లడించారు. ఈ మేరకు అన్ని బ్యాంకులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇందిరా మహిళా శక్తి పథకం కింద సిరిసిల్లలోని 16 వేల మగ్గాలకు నిరంతరం పని కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

# పంచభూతాలపై కాంగ్రెస్ పడగ..

**హైదరాబాద్:** 'పంచభూతాలను సైతం కాంగ్రెస్ నేతలు దోచుకుతింటున్నరు.. రాష్ట్రాభివృద్ధికి భూములిచ్చిన రైతులను నిస్సిగ్గుగా దోపిడీ చేస్తున్నరు.. బకాసురుడితో పోటీపడుతూ తెలంగాణ భూ ములను కాంగ్రెస్ నేతలు బుకపడుతున్నరు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ధ్వజమెత్తారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల రైతులకు పరిహారంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కేటాయించిన ఇండ్లస్థలాలను.. కాంగ్రెస్ నేతలు బలవంతంగా తమ పేరిట రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని బుధవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకొస్తే ఫార్మాసిటీని రద్దుచేసి, భూములను తిరిగి అదే రైతులకు ఇస్తామంటూ గద్దెనెకిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడా విషయాన్నే మరిచిపోయిందని మండిపడ్డారు. 19,400 ఎకరాల్లో గ్రీన్‌ఫార్మా సిటీ ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ సత్సంకల్పానికి మద్దతుగా ఆనాడు భూములిచ్చిన రైతులకు తమ ప్రభుత్వం మెరుగైన నష్టపరిహారం ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. పట్టా భూమికి ఎకరాకు రూ.16.5 లక్షలు, అసైన్డ్ భూమికి ఎకరాకు రూ.8.5 లక్షల చొప్పున పరిహారం ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ పరిహారంతోపాటు నిర్వాసితులకు కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట పరిధిలో 1,400 ఎకరాల భూమిని కేటాయించిందని, దాదాపు 560 ఎకరాల్లో భారీ లేఅవుట్‌ను రూపొందించిందని గుర్తుచేశారు. రైతులు ఇచ్చిన ఎకరా భూమికి బదులుగా అభివృద్ధి చేసిన 121 చదరపు గజాల ఇంటి స్థలం చొప్పున పరిహారంగా ప్రకటించిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో వారికి ఇండ్లస్థలాలను అప్పగించే ప్రక్రియ వాయిదా పడిందని పేర్కొన్నారు. ఇప్పుడా ఆ భూములను కొల్లగొట్టే ఉద్దేశంతోనే రేవంత్‌రెడ్డి సరార్.. ఏడాదిన్నరగా పొజిషన్ ఇవ్వడమే లేదని విమర్శించారు. ఆ లేఅవుట్లలో నుంచే 330 ఫీట్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి అలైన్‌మెంట్ ఖరారు చేసి.. రైతుల నోట్లో మట్టికొట్టారని కేటీఆర్ మండిపడ్డారు.

# రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్

మొదటి పేజి తరువాయి



మాజీ మంత్రి హరీష్‌రావు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టలను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే.. ఉత్తమ్ కుమార్ రెడ్డిని విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
3.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



# యువకుడు దారుణ హత్య

## హతుడు వెస్ట్ బెంగాల్ వాసి

## ప్రత్యేక బృందాలతో నిందితుడి కోసం గాలింపు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

వెస్ట్ బెంగాల్ కు చెందిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యడు. ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాల గూడలో బుధవారం జరిగింది. వివరాలు..వెస్ట్ బెంగాల్ కు చెందిన రోషన్(35) వారం రోజుల క్రితం మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ కు వలస వచ్చాడు. పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి రోషన్ దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన గొడవలో అతడిని చంపేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యానంతరం రోషన్ స్నేహితుడు పరారయ్యాడు. క్లూస్ టీం, జాగిలాలను రప్పించి వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు కేసు దర్యాప్తులో ఉంది

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి కాపీ అందజేత



**ఆర్మూర్ ,విశాలభారతి:**

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఇస్సాపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి ముత్తెన్న ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కొరకు నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించడంతో తక్షణమే స్పందించి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి కాపీని బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.






# అణగారిన బిడ్డ అడ్లూరి... అదుర్స్!

సూర్యభగవానుడు తూర్పున ఉదయిస్తాడన్నది ఎంత నిజమో... ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఎంతటి మహిగల దేవుడో... ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి అదుర్స్ అన్నది కూడా అంతే సత్యం. ఎందుకంటే, ఆ నియోజకవర్గంలో ఆయన ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నరో... అక్కడి ప్రజలకు సేవ చేసేందుకు ఎంత తిరిగిండ్రో ఆయనకే తెల్సు, ఆ ప్రాంత ప్రజలకే బాగా తెలుసు. గత కొన్ని పర్యాయాలుగా ఆయనపై డబ్బు దండెత్తాలని చూసింది... దౌర్జన్యం దండెత్తాలని ప్రయత్నించింది... వంచన దండెత్తాలని ఎత్తుగడలు వేసింది... అయితే, అవేవీ పారలేదు. ఎందుకంటే, అడ్లూరి దేనికి దడవని నాయకుడు. కష్టానికి... కష్టపడే తీరుకు నిలువెత్తు నిదర్శమైన నేత గురించి మరిన్ని విషయాలు తెలుసుకుందాం .బ్రిటిషోడు ఈ దేశాన్ని మొత్తం ఊడ్సుకపోయినంక, పేదోళ్లకు పట్టెడన్నం పెట్టింది కాంగ్రెస్ పార్టీయే. అసలు ఈ దేశంలో సంక్షేమం అంటే ఫస్టు మనకు యాదికొచ్చేది కాంగ్రెసే. అటువంటి పార్టీ నుంచే కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ ఫలాలు అందుకొని... ఒక దళిత నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అవడటం అంటే మాములు విషయమా? కానే కాదు. నేను ఎవరి గురించి చెబుతున్నానో మీకు అర్థం అయ్యే ఉండొచ్చు ఇప్పటికే. నూతనంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఇటీవల మంత్రిగా సేవలందించి అవకాశం ఇస్తే... చాలామంది అదృష్టం అన్నారు. మరికొంత మంది అనూహ్యం అన్నారు. కానీ, నేను మాత్రం... ఆయన అలుపెరగని కష్టానికి వచ్చిన అందలం అంటాను. సుమారు మూడు దశాబ్ధాలకు పైగా ప్రజా సేవ చేసిన ఒక కాంగ్రెస్ కార్యకర్తకి ఆ పార్టీ కట్టిన పట్టం ఇది అంటాను.ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రాష్ట్ర మంత్రివర్గంలోకి చేరడం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకొని కష్టపడినందుకు తగిన ఫలం లభించింది. మేడారం, ధర్మపురి నియోజకవర్గాల్లో వరుస ఓటములతో కుంగిపోకుండా పట్టువదలని విక్రమార్కుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్. కొన్ని పర్యాయాలుగా పోటీ చేస్తూనే... అంతా సవ్యంగా జరిగితే అడ్లూరి 2009లోనే ఎమ్మెల్యే కావాల్సిన నాయకుడు. 2018లో గెలుపు తలుపుతట్టినంత పని చేసింది. కానీ, విజయం రాలేదు. 2023లో తొలిసారి రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పటిదాకా ఆయనకు ప్రభుత్వం విప్‌గా అవకాశం కల్పించింది. ఒక పేద దళిత కుటుంబంలో జన్మించి... పార్టీలో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి విద్యార్థి నాయకుడిగా ఎదిగిన అడ్లూరి సౌమ్యుడిగా పేరున్నది. పార్టీ గాడ్ ఫాదర్లు, గ్రాండ్ ఫాదర్లు ఎవరూ లేకపోయినా శిఖర స్థాయికి చేరిన నేత ఆయన. రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న లక్ష్మణ్‌కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో చాలా సార్లు గెలుపు సమీపం వరకు వచ్చి ఓటమి చవి చూశారు. అయినా అలు పెరగకుండా ఓపిగ్గా పోటీ చేస్తూ వస్తున్నారు. 2018 ఎన్నికల్లో సుమారు 400 ఓట్ల తేడాతో ఓటమి చెందడంతో లెక్కింపు ప్రక్రియలో లోపంపై న్యాయ స్థానాన్ని ఆశ్రయించి, దాదాపు అయిదేళ్ల పాటు పోరాటం సాగించారు. తుది తీర్పు రాకముందే



సాగర్ కేవీ

2023 ఎన్నికలు వచ్చాయి. జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఒక్క ధర్మపురిలోనే కాంగ్రెస్ గెలవడమంటే ఆయన కష్టం ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా చేసిన అనుభవం, పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా పని చేయడం... ఆయనకు పార్టీలో ఉన్న అనుభవాలు అంతా ఇంత కాదు.అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మరోసారి అదృష్టం వరించింది. గతంలో ధర్మారం జడ్పీటీసీ సభ్యు డిగా కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. ఆ సమయంలో ఆరెపల్లి మోహన్ ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నారు. అదే సమయంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ నుంచి మోహన్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన జడ్పీ ఛైర్మన్ స్థానానికి రాజీనామా చేయడంతో లక్ష్మణ్‌కుమార్‌ను ఆ పదవి వరించింది. 2010 నుంచి 2012 వరకు జడ్పీ ఛైర్మన్‌గా, 2013 నుంచి 2014 వరకు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. జడ్పీటీసీ సభ్యుడిగా మొదటిసారి ఎన్నికైనపుడే ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారే మంత్రిగా నియమితులు కావడం విశేషం. ధర్మపురి శాసనసభ నియోజకవర్గం నుంచి లక్ష్మణ్ కుమార్ తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009–2011 మధ్య కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 22,039 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ప్రభుత్వ విప్‌గా సేవలందించి... మంత్రిగా అవకాశం రావడం అద్భుత విషయం.



### అణగారినవర్గాల సంక్షేమానికే మంత్రి తొలి సంతకం

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నిరూపించారు. ఇటీవల ఆయన రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి అడ్లూరి ఈ ఏడాది ఐఐటీల్లో సీట్లు పొందిన ఎస్సీ గురుకుల సొసైటీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించడం చాలా గొప్ప విషయం. నీట్, జేఈఈలో ప్రతిభ చూపిన మరో 100 మంది విద్యా ర్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 844 మంది దివ్యాంగుల స్వయం ఉపాధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేసి అదుర్స్ అనిపించుకున్నారు. గిరిజన విద్యార్థుల విదేశీ విద్య విద్యార్థుల సంఖ్యను ఏటా 100 నుంచి 500కు పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ విద్యార్థుల విదేశీ విద్యకోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద 2025–26 ఏడాది నుంచి విద్యార్థుల సంఖ్యను 210 నుంచి 500కు పెంచేందుకు ఆర్థికశాఖ అను మతితో ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి, జీవనోపాధికి యూనిట్ల ఏర్పా టుకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ.3.55 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో 2,367 సంఘాలు లబ్ధి పొందనున్నాయి. ఎస్టీ గురు కుల సొసైటీ, సంక్షేమశాఖ పరిధిలో గిరిజన విద్యాలయాల మర మ్మతులకు రూ.79.61 కోట్లతో పనులు చేపట్టేందుకు అను మతిచ్చారు. రాష్ట్రంలో 29 మినీగురుకులాల నిర్వహణ కోసం రూ.17.18 కోట్లు ఖర్చు చేయనున్నట్టు వెల్లడించారు. ఇదంతా కష్టాలు తెలిసిన నాయకుడు మంత్రిగా ఉండటం వల్లనే జరిగింది.

# సమ్మెను జయప్రదం చేయండి

## అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మెడికల్ ఆఫీసర్ ప్రసన్న లక్ష్మికి సమ్మె నోటీసులు అందజేసిన ఆశవర్కర్లు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మెడికల్ ఆఫీసర్ ప్రసన్న లక్ష్మికి సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9 తారీకు సమ్మె జయప్రదం చేయాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల కమిటీ, ఆశా వర్కర్ల తో మెడికల్ ఆఫీసర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, ప్రధానంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, కార్మికులు పోరాడి తెచ్చుకున్న 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక లేబర్ కోర్డు తీసుకొచ్చి, కార్మికులకి ఎటువంటి హక్కులు లేకుండా, చేస్తుంది. కార్మికులు ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని




దినాలు సాధించుకుంటే 8 గంటల పని దినాలు తీసివేసి 12 గంటలు చేయాలని, కలిసి వేతనాలు అమలు చేయ కుండా కార్మికులు అడిగే హక్కు లేకుండా, బిజెపి ప్రభుత్వం, తీసుకొస్తుంది, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేసి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి, కనీస వేతనాలు అమలు చేయాలని, కోరుతూ ఈనెల తొమ్మి దిన దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు, పారిశ్రామిక కార్మికులందరూ సార్వత్రిక సమ్మెలో పాలొనాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు ఎలకపల్లి మహేష్,, ఆశ వర్కర్లు, రమాదేవి, యమునా, స్వరాజ్యం, , సుహాసిని, జ్యోష్ణ పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని లో 11వ వార్డుకు చెందిన బాల్యం చంద్రయ్య అత్యవసర కాలు చికిత్స నిమిత్తం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య 75000 వేల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు మల్లయ్య,మెగుదాల రమేష్ గౌడ్,11వ వార్డ్ అధ్యక్షులు గోష్క వినయ్,గుర్రం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం
3.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





## 15 లక్షల వ్యాయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లకు సత్కారం

**మేడిపల్లి, విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ నగర పరిధిలోని 6వ డివిజన్లో గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రూ.15లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా డివిజన్ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పట్ల చూపిన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలుపుతూ, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జిలాని పాషా, కాంట్రాక్టర్ ఇర్షాద్ ఖాన్ రాజశేఖర్, వంగూరి జంగయ్య, బాషా, సాయిరాం, సంగు రాజు, సురేష్, ఇబ్రహీం, సలీం,గౌస్, బిక్షపతి, తాహెర్, చారి,నరేష్, ఖాసీం, రామకృష్ణ, రమణ బాబు, అలవాల కృష్ణ, రంగయ్య, కొత్త యాదయ్య, అలవాల బాలయ్య, రాజు, బి.యాదగిరి, బిజిలి కృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** జుబ్లీహిల్స్ లో గల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో వారు విదేశి పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్.అలాగే ఈ నెల శుక్రవారం 4వ తేదిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి,శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకాంత్ గౌడ్ తో పాటు వారి సోదరులు శివకుమార్ గౌడ్,మహేష్ గౌడ్ తదితరులున్నారు.దేవరుప్పుల, విశాలభారతి: జుబ్లీహిల్స్ లో గల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో వారు విదేశి పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్.అలాగే ఈ నెల శుక్రవారం 4వ తేదిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి,శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకాంత్ గౌడ్ తో పాటు వారి సోదరులు శివకుమార్ గౌడ్,మహేష్ గౌడ్ తదితరులున్నారు.

## పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన.....

### శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య కమిటీ సభ్యులు

### వార్డ్ నెంబర్ 3 శ్రీనగర్ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరిన మాజీ కౌన్సిలర్ మణెమ్మ రామలింగం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ వార్డ్ నెంబర్-3 శ్రీనగర్ కాలనీ నందు ఉన్నటువంటి శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు రోడ్లు లేక కాలనీలో ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ నందు రోడ్లు డ్రైనేజీ వేయించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మణెమ్మ రామలింగం మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ నందు ఉన్నటువంటి శ్రీనగర్ కాలనీ నందు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఋఅక్కడ ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారి యొక్క సమస్యలకు తగిన పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని పెద్ద అంబర్పేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిని శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి వినతి పత్రము అందజేయడం జరిగింది, రానున్న వర్షా కాలంను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని వారి యొక్క సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ మెంబర్ శంకరయ్య గౌడ్, శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ చైతన్య, జనరల్ సెక్రెటరీ యాఖుబ్ పాషా, జాయింట్ సెక్రెటరీ కే శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ శ్రీకాంత్ తోపాటు కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని ఆర్ టి సి మజ్దూర్ కాలనిలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతోపాటు కాలనీవాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని , అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు నాయక్, కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బీసీ నాయకులు

**చౌటుప్పల్, విశాలభారతి:**



పట్టణంలోని తంగడపల్లి కి చెందిన బీసీ సంఘం నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్, తంగడపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గట్టు వెంకటేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు తెలంగాణ బిసి పోలిటికల్ జె ఏ సి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి,మల్లన్న చేపడుతున్న బిసి ఉద్యమాన్ని కి సంపూర్ణ మద్ధతు తెలియజేశారు. బీసీల కొరకు ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనకు బొకే, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడతూ రాబోయే 2028 సార్వత్రిక ఎన్నికల్లో బిసి ముఖ్యమంత్రి అవడం ఖాయం అని ఆయన అన్నారు. బిసి ప్రభుత్వం రాగానే బిసి ప్రజలకు 2 ఎకరాల భూమి ని పంపిణి చేస్తామని అన్నారు. అదే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లు అంతా కలిసి కట్టుగా పోరాడి మన బిసిల అధికార కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి పోలిటికల్ జె.ఏ.సి సమన్వ యకర్త బందారపు నర్సయ్య గౌడ్, బొల్లమోని శంకరయ్య ముదిరాజ్,సిలివేరు వెంకటేష్ శాలివాహన,జెట్ట ముత్యాలు కురుమ,గట్టు లింగస్వామి ముదిరాజ్,నక్క శివకుమార ముదిరాజ్,అన్నమోని వెంకటేష్ ముదిరాజ్,బొల్లమోని స్వామి ముదిరాజ్,కందుల పరమేష్ ముదిరాజ్,బొల్లమోని సంపత్ కుమార్ ముదిరాజ్,రాచకొండ పురుషోత్తం చారి,నక్క నాగరాజు ముదిరాజ్,పగిళ్ల మల్లేష్ రజక మరియు ముదిరాజ్,ఇతర బిసి కులాల నాయకులు పాల్గొన్నారు .



## సీజనల్ వ్యాధులు అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### వంద పడకల ఆసుపత్రి నీ సందర్శించిన జిల్లా ఐద్వా బృందం

**మణుగూరు, విశాలభారతి:**

సీజనల్ వ్యాధులను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీతామహాలక్ష్మి ఎం జ్యోతి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రిని సందర్శించారు. డాక్టర్స్ ను కలిసి ఆసుపత్రి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఐసియు, బ్లడ్ బ్యాంక్, దూరప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యాలు లేవని డాక్టర్లు తెలిపారు. ఆస్పత్రిలో శానిటేషన్ విధానంపై లెట్రిన్ సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ ఆసుపత్రి కింద నిర్మించడంతో సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. త్వరలోనే ఆధునిక పద్ధతిని ఉపయోగించి మెరుగుపరుస్తామన్నారు, అనంతరం ఆస్పత్రిలో ఇన్ పేషెంట్ వార్డులలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు దొడ్డి నిర్మల, ఐద్వా నాయకులు పిట్టల నాగమణి, కోండ్రు గౌరీ, బోడ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ రెడ్డి చేసిన సేవ మరువలేనిది

### సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ పరిధి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ యాదవ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జయశ్రీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి విచ్చేసి యాదవ రెడ్డి ని పూలమాల వేసి శాలువా తో ఘనంగా సన్మానించారు.ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయవలసిందీనని ఎవ్వరికి ఉద్యోగం శాశ్వతం కాదని అలాగే యాదవ రెడ్డి చాలా పద్ధతి గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని అన్నారు.తన శేష జీవితం ఆయురారోగ్యాలతో పాటు కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ సమాజానికి యాదవ రెడ్డి చేసిన సేవ మరువలేనిదని,నిబద్ధతతో విధులు నిర్వహించిన వ్యక్తి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాములు చౌటుప్పల్ ఎస్సైలు యాదగిరి,నర్సిరెడ్డి,రామన్నపేట ఎస్సై మల్లయ్య,నారాయణపురం ఎస్సై జగన్,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడుఎమ్మెల్యే పైఓ తీవ్ర విమర్శలు

### మల్లి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చండూరు, విశాలభారతి:**




మునుగోడుమాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చండూర్ పట్టణంలో పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికార దుర్వినియోగంతో మునిసిపాలిటీ మాజీ చైర్మన్ తోకల వెంకన్న భవనాన్ని అర్ధరాత్రి రాజకీయ కక్షతో కూల్చించిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంకన్న కుటుంబానికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చండూర్ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి. రహదారి వెడల్పు కేవలం బీఆర్ఎస్ నేతలకేనా, కాంగ్రెస్ నేతల భవనాలకు రోడ్డు వెడల్పు నిబంధనలు వర్తించావా, బీఆర్ఎస్ నేతల భవనాలే ఎందుకు కూల దోస్తున్నారు అని ప్రశ్నించారు.ఇది ద్వంద్వ ధోరణి కాదా? అని నిలదీశారు. ఎమ్మెల్యేగా పదవిలోకి వచ్చి18 నెలలు పూర్తయ్యినా ఒక్క ప్రభుత్వ నిధి కూడా గ్రామాల అభివృద్ధికి తీసుకురాలేదని విమర్శించారు. గ్రామాల్లో తిరుగుతూ లక్ష రూపాయలు ఇస్తా,ఇల్లు కట్టిస్తా,8లక్షల సహాయం చేస్తా,అని చెప్పినవాడివి.కానీ ఇవన్నీ సోషల్ మీడియా స్టంట్లు తప్ప,ఏ ఒక్కరికి సహాయం చేసిన చరిత్ర లేదు అని ఎద్దేవా చేశారు. పార్టీకి విధేయత ఎక్కడ,లేకపోతే రాజీనామా చేసి బయటకు రా అని సూటిగా ప్రశ్నించారు. చండూర్ అభివృద్ధి చేయలేని నీవు భవనాలు కూలుస్తావా,రాజకీయ కక్షతో భవనాలు కూల్చడం కాదు,అభివృద్ధి చేయడమే నాయకత్వ లక్షణం అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ అధికారులపై తీవ్ర ఆగ్రహం చెందారు. ప్రభుత్వ అధికారులు స్వతంత్రంగా కాకుండా అధికార పార్టీకి,స్థానిక ఎమ్మెల్యేకు ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు.



## పుట్టింటికి వెళ్ళొచ్చేసరికి చోరీ

### 21 తులాల బంగారం అపహరణ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

ఓ మహిళ పుట్టింటికి వెళ్ళొచ్చేసరికి దొంగలు చోరీకి పాల్పడ్డారు. 21 తులాల బంగారం అపహరించుకుపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ గూడ కృష్ణానగర్ కాలనీలో జరిగింది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో ఉండే స్వప్న అనే మహిళ తన కుటుంబ సభ్యులతో తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా లింగంపల్లిలో పుట్టింటికి ఇంటికి తాళం వేసి మంగళవారం వెళ్ళింది. ఈ విషయం తెలుసుకున్న దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి బీరువాతాళాలు పగలగొట్టారు. అందులో ఉన్న 21 తులాల బంగారం తో పాటు లక్ష రూపాయలు నగదు చోరీ చేశారు. బుధవారం ఉదయం గమనించిన స్థానికులు ఆమెకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఇంటికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు క్లూస్ టీమ్ తో వివరాలు సేకరించారు. దొంగలు వచ్చి స్వప్న ఇంట్లో చోరీకి పాల్పడిన దృశ్యాలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి. బుధవారం బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## స్థానిక ఎన్నికల్లో విజయమే బిఆర్ఎస్ కి మరింత బలం

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల పోరాడాలి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో, ఒక సైనికుడిల పోరాడి గులాబీ జెండా ఎగరేయాలి, ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను ప్రజలు గ్రహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో, ప్రతి వాడ వాడన గులాబీ జెండా ఎగిరేయాలని, ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పోరాడాలని జనగామ జిల్లా దేవరుప్పు మండలం కోలుకొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి. ఈ కార్యక్రమంలో కోలుకొండ ఎంపిటిసి పరిధి ఇంచార్జ్ కొల్లూరి సోమయ్య జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వా మల్లేశం దేవరుప్పుల మండల ఇంచార్జ్ గాంధీ నాయక్ కోలుకొండ గ్రామ ఇంచార్జ్ గొడుగు మల్లికార్జున్ తాజా మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశాల భాగస్వామ్యం



### మల్లాపూర్ యూపీఎచ్ సి లో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు

**నాచారం, విశాలభారతి:**

జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మల్లాపూర్ యూపీఎచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొనబోతున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో సమ్మె నోటీసును మల్లాపూర్ మెడికల్ ఆఫీసర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియునాయకురాలు లత మాట్లాడుతూ శతాబ్దాలుగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం ఆందోళనకరం అని అన్నారు. ఈ కోడ్‌లు అమలైతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టమవుతుందని, కార్మికుల ఐక్యత శక్తిని దెబ్బతీయడానికి, అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశంలోని పరిస్థితులపై సమీక్ష తర్వాత, వివిధ కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, అసోసియేషన్లు కలిసి జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జరగబోయే నిరసన ప్రదర్శనలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమ్మె నోటీసు అందజేసిన సందర్భంగా మల్లాపూర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## పోచారం శ్రీనివాసరెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

**ఎల్బీనగర్, విశాలభారతి:**బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్ గుప్త కలిశారు.